


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 220 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 15 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE :220 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 15 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు... 9 మంది మృతి

- శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో ప్రమాదం
- బాయిలర్ ట్యూబ్‌లో పేలుడు
- 30 మందికి పైగా గాయాలు



పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని ఈ విద్యుత్ ప్లాంట్‌లో మధ్యాహ్నం బాయిలర్

మిగతా 2లో

## క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

### టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు

- అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ప్రారంభం
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏఐ, క్వాంటం నైపుణ్యాల్లో 45 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రణాళిక
- డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించనున్నట్టు వెల్లడి
- స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం టెస్ట్‌బెడ్‌లను అభివృద్ధి చేసినట్టు తెలిపిన ప్రభుత్వం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవం, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను రాష్ట్రంలో ఆవిష్కరించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో '1ఎస్', గన్నవరంలోని మేధా టవర్స్‌లో '1క్యూ' పేరిట ఏర్పాటు చేసిన క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జాతికి అంకితం చేశారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్, క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, ధ్రువీకరించే సామర్థ్యం కలిగిన తొలి రాష్ట్రంగా అవతరించింది.

**రాష్ట్ర భవిష్యత్తుకు సరికొత్త దిశ.. దేశంలో తొలి క్వాంటం ఫెసిలిటీలు ప్రారంభం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటం సైన్స్ వందేళ్లు పూర్తి చేసుకున్న వేళ, ప్రపంచ క్వాంటం దినోత్సవాన ఈ ఫెసిలిటీలను ప్రారంభించుకోవడం ద్వారా చరిత్ర సృష్టించామని అన్నారు. "విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతి నాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ, మేధా టవర్స్‌లో 1క్యూ క్వాంటం సిస్టమ్‌ను ఏర్పాటు చేశాం. ఈ టెస్ట్‌బెడ్‌లను పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నాం" అని తెలిపారు. భారత తొలి ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలకు, అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాందికర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్‌ప్యాడ్**


"పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత కీలకమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం. ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ అంతకన్నా ప్రధానం" అని చంద్రబాబు నొక్కి చెప్పారు. భవిష్యత్తును శాసించే శక్తి క్వాంటం సాంకేతికతలోనే ఉందని, అందుకే అమరావతిని క్వాంటం టెక్నాలజీకి లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. ఐటీ రంగంలో తెలుగువారు పోషించిన కీలక పాత్రను

మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

### ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ
- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి
- 2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు
- ఇది పార్టీలకు అతీతమైన, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని వెల్లడి
- ప్రధాని మోదీ సంకల్పాన్ని సమష్టిగా బలపరుద్దామని చంద్రబాబు విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ

మిగతా 2లో



## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

### జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, ఎదు రయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయిం చాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని

మిగతా 2లో

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్

- రెడ్ బుక్ పేరుతో లోకేశ్ అల్లకల్లోలం సృష్టిస్తున్నారన్న భరత్
- అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని వ్యాఖ్య
- జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయిస్తున్నారని మండిపాటు




పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జయంతికి,

మిగతా 2లో

## అమరావతి కాదు.. ప్రజలు 'చంద్రావతి' అని పిలుస్తున్నారు



- అమరావతిని ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న చింతా మోహన్
- తిరుపతిని రాజధానిగా చేయాలని సూచన
- నియోజకవర్గాల విభజన దేశ విభజన భావజాలానికి దారి తీయవచ్చని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రె స్ నేత చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢి ల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, అమరావతి నిర్మాణంపై అభ్యంతరాలు వ్యక్తం

మిగతా 2లో

## మోదీకి ట్రంప్ ఫోన్...

### 40 నిమిషాల పాటు సంభాషణ


- ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి
- ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్ముజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ

మిగతా 2లో



## నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు

### తమిళనాడు ఓటర్లపై విజయ్ హామీల వర్షం



- తిరుప్పూర్ ఎన్నికల సభలో కీలక హామీలు ప్రకటించిన టీవీకే అధినేత విజయ్
- చేనేత కార్మికులు, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు
- ఏప్రిల్ 16న పార్టీ పూర్తిస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తామని వెల్లడి
- తమిళనాడులో 'విజిల్ విప్లవం' కోసం తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపు

పెన్ పవర్ డెస్క్:మిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్.. తన ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం కురిపించారు. తమిళనాడు రాజకీయాల్లో కీలకమైన కొంగు ప్రాంతంలోని టెక్స్‌టైల్ హబ్‌గా పేరుగాంచిన తిరుప్పూర్‌లో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు, రైతులు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. తమ పార్టీ పూర్తిస్థాయి ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 16న పుస్తక

మిగతా 2లో



## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

- బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సామ్రాట్ చౌదరి
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి

మిగతా 2లో

## నియోజకవర్గాల పునర్విభజన...

### 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిళ్ రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం



పెన్ పవర్ డెస్క్:నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజ న బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది. పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో

మిగతా 2లో

## తెలంగాణలో మండుతున్న ఎండలు... పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు

మిగతా 2లో

# ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాలను కలిసిన అన్నవరం దేవస్థానం ఈఓ.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఏప్రియల్ 14:** ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాను, నూతనంగా నియమతులైన ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్తిపాడు మండలం, పెదశంకర్లపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరుపుల సత్యప్రభ రాజాను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి ఈఓ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఓరుపుల సత్యప్రభ రాజా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగిన ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ ఓ సూర్యచక్రరావు కు సూచించారు.



పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## చింతా అనురాధ స్వగ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అల్లవరం,పెన్ పవర్, ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మాజీ ఎంపీ చింత అనురాధ స్వగ్రామం మొగలమూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన బాట ఆదర్శనీయమని మాజీ ఎంపీ చింతా అనురాధ అన్నారు ఈ కార్యక్రమంలో కాశి చిరంజీవి మద్ద వినోద్ చింతా భాస్కరరావు కోరుకొండ చిట్టిబాబు గోతం సత్యనారాయణ రొక్కాలి చిన్ని రాయుడు విష్ణు చింతా గణేష్ చింతా ప్రసాద్ గోగు కామేష్ కటారి రతన్ రాజ్ సాపే సారథి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14;**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఎంపీడీవో ఏ.రాజు మండల పరిధిలో వివిధ గ్రామాల్లో పర్యటించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి జై భీమ్ జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశానికి ఎనలేని సేవలు అందించి బడుగు బలహీన వర్గాల పేద వర్గాల అందరికీ కూడా సమ న్యాయం కల్పించేలా రాజ్యాంగ సవరణలో ఎన్నో పొందుపరిచారన్నారు. ఈరోజు ఆయన మన ముందు లేకపోయినా మన గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికీ నిలిచి ఉంటారని ఆయన కొనియాడారు. అలాగే మండల పరిధి అన్ని గ్రామాల్లో నాయకులు అధికారులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోక్షాంజలి, నేతలు సాలి సత్యనారాయణ, అంగన్వాడీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతపల్లి వీరభద్రరావు మృతి పట్ల సంతాపం

**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14:**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు మరణం పట్ల పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ సాలాది సాయిబాబు మాట్లాడుతూ వీరభద్రరావు మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చూపిన అంకితభావం చిరస్మర ణీయమని అన్నారు. వీరభద్రరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సాలాది సాయిబాబు తెలిపారు.



## ఏలేశ్వరం లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 14:** ఏలేశ్వరం మండలం 12 గ్రామాల్లో, పట్టణంలో 10 సెంటర్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

లింగంపర్తి గ్రామంలోని అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో "స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం" పెంపొందించేందుకు అనేక అధికరణలు పొందుపరిచారని దీనిద్వారా సమ సమాజస్థాపన వైపు భారతదేశం దూసుకుపోతుందన్నారు.

ఆ మహనీయుడు అణగారిన వర్గాల కోసం ఎంతో పాటు పడ్డారని, ఆ మహనీయుని ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. పట్టణం లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా టీడీపీ శ్రేణులు క్వారీ ఏరియా, రాజమండ్రి కాలనీ, పాత బస్టాండ్, పెద్ద వీధి పార్క్, లింగవరం జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో విగ్రహలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండల ప్రజాపరిషత్ కార్యాలయం, నగర పంచాయతీ కార్యాలయం లలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలో మర్రి వీడు, జె అన్నవరం, తూర్పు లక్ష్మీపురం, సి రాయవరం, రమణయ్యపేట, పెద్దనాపల్లి, సిరిపురం, పేరవరం, భద్రవరం,యర్రవరం, తిరుమాలి గ్రామాలలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన నాయకులు, అంబేద్కర్ వాదులు ఆయా గ్రామాల్లో వద్ద ఆ మహనీయుని విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

# నేటి యువతకు అంబేడ్కర్ ఆదర్శం






**వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు -- ప్రపంచ మేధావికి ఘన నివాళి**

**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 14:** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కాజులూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామాలన్నింటిలోనూ అంబేద్కర్ ఆశయాలు ప్రతిధ్వనిస్తూ ప్రజలు, అధికారులు, యువత భారీగా పాల్గొన్నారు. పల్లిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల తహశీల్దారు జి.ఆర్.ఠాగూర్ మాట్లాడుతూ నేటి యువతరం అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ముందుగా మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శలపాక గ్రామంలో అంబేద్కర్ జయంతిని ప్రత్యేకంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని గుర్రపు బండిపై గ్రామ వీధులలో ఊరేగిస్తూ ఘనంగా వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, న్యాయం, మానవ హక్కుల కోసం చేసిన కృషి నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. "విద్య, సంఘటితం, పోరాటం" అనే ఆయన సందేశం ప్రతి ఒక్కరికీ ప్రేరణనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, రాజకీయ నాయకులు, అంబేద్కర్ వాదులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్నవారు పిలుపునిచ్చారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్‌కు మంత్రి సుభాష్ నివాళులు

**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాజులూరు మండలంలోని చేదువాడ, కాజులూరు, దుగ్గుదూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి, సమ సమాజ నిర్మాణానికి ప్రాణం పెట్టిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవ గౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం అంబేద్కర్‌దని పేర్కొన్నారు. కుల వివక్ష, అంటరానితనం తీవ్రంగా ఉన్న కాలంలో వాటి నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సంస్కర్తగా ఆయనను అభివర్ణించారు. విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని నమ్మి కోట్లాది మందికి మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్త్రీలకు ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, కార్మికుల హక్కుల పరిరక్షణలో కనీస వేతనాలు, మహిళలకు సమాన హక్కులు, ప్రసూతి సెలవుల కోసం కృషి చేసిన సంస్కర్తగా అంబేద్కర్ నిలిచారని మంత్రి చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందిస్తూ భారత రాజ్యాంగ ప్రధాన శిల్పిగా ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి కూడా అంబేద్కర్ విశేషంగా దోహదపడ్డారని మంత్రి పేర్కొన్నారు. భారతీయ ఆర్థిక వ్యవస్థకు బలమైన దిశానిర్దేశం చేసి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనకు ప్రేరణగా నిలిచారని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆర్థిక సంస్కరణలపై దూరదృష్టితో పనిచేసిన నాయకుడని కొనియాడారు. "బోధించు -- సమీకరించు -- పోరాడు" అనే మహావాక్యంతో ప్రజల్లో చైతన్యం నింపిన దార్శనికుడిగా అంబేద్కర్ ఆలోచనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని మంత్రి అన్నారు. ఆయన విగ్రహాలను పూజించడం మాత్రమే కాకుండా, ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, జనసేన మండల అధ్యక్షుడు బొండా వెంకన్న, డీసీ లకాని కృష్ణచైతన్య, దళిత నాయకులు రంపాల రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, టీడీపీ మండల అధ్యక్షులు డాక్టర్ బాబు, జల్లి సత్యనారాయణ, కోట తాతబ్బాయి, పోతు జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాజులూరులో నిర్వహించిన సహపంక్తి భోజనంలో మంత్రి సుభాష్ పాల్గొని ప్రజలతో కలిసి భోజనం చేశారు.



# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**వైయస్సార్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల**

**రావులపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు కలిసి రావులపాలెంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కోనసీమ ముఖద్వారం వద్ద కేక్ కట్ చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇందిరా కాలనీ, కొత్తపేట రెడ్డప్పపేట తదితర ప్రాంతాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, అంటరానితనం, వివక్షలపై అంబేద్కర్ చేసిన పోరాటం సమాజానికి మార్గదర్శకమని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు , అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు ఎప్పటికీ మార్గదర్శకం

- కొత్తపేట నియోజకవర్గంలో పలు గ్రామాలు లో ఉన్న విగ్రహాలు పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన
- కొత్త పేట కాంగ్రెస్ కోఆర్డినేటర్ డాక్టర్ రౌతు ఈశ్వరరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 135వ జయంతి సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ రౌతు ఈశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. మంగళ వారం నియోజకవర్గంలోని ఉన్న పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు, రావులపాలెం, ఆత్రేయపురం మండలం ర్యాలి, ఆలమూరు మండలం జొన్నాడ తదితర గ్రామాల్లో పర్యటించిన ఆయన, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన రాజ్యాంగంలో అనేక ముఖ్యమైన అంశాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు."అంబేద్కర్ శారీరకంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, ఆశయాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని రౌత్ ఈశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆలమూరు మండల అధ్యక్షుడు నక్క సుబ్బారావు, రావులపాలెం మండల అధ్యక్షుడు కొప్పాల రాంబాబు, జిల్లా కార్యదర్శి గ్రంధి శేషగిరిరావు, కోట వాసు తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

## ఫెర్టిలిటీ సంరక్షణపై "జననీ యాత్ర" అభినందనీయం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**రావులపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14:**గ్రామీణ ప్రాంతాల్లో ఫెర్టిలిటీ సంరక్షణపై అవగాహన పెంచడం, సమర్థవంతమైన చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ చేపట్టిన "జననీ యాత్ర"ను కొత్తపేట ఎమ్మెల్యేబండారుసత్యానందరావు అభినందించారు.మంగళవారం జననీ యాత్ర రావులపాలెం హై స్కూల్‌కు చేరిన సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి తమ సేవలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అనపర్తి టీడీపీ పరిశీలకులు ఆకుల రామకృష్ణతో కలిసి యాత్రను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై హెచ్చరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం జననాల రేటు 1.7కు పడిపోవడం భవిష్యత్తులో సామాజిక, ఆర్థిక సమస్యలకు దారి తీస్తుందని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు కలిగి ఉండాలని ముఖ్యమంత్రి సూచిస్తున్నారని చెప్పారు.ఇలాంటి సమయంలో ఫెర్టిలిటీ సమస్యలపై అవగాహన కల్పించడం, సరైన ఆహారం, జీవనశైలి మార్పులు, వైద్య సహాయం అందించడం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఇన్‌ఫెర్టిలిటీని సామాజిక సమస్యగా కాకుండా వైద్యపరమైన సవాలుగా చూడాలని సూచించారు.

2009లో స్థాపించబడిన ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ దేశవ్యాప్తంగా 19 నగరాల్లో 31 కేంద్రాలతో సేవలు అందిస్తూ, ఐవీఎఫ్, ఐయూఐ వంటి ఆధునిక చికిత్సల ద్వారా లక్షకు పైగా శిశువుల జననానికి దోహదపడిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు ఈ సేవలను తీసుకెళ్లే వారి ప్రయత్నాన్ని ఎమ్మెల్యే అభినందించారు.


## గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం ఆధ్వర్యంలో తాజా మాజీ పాలకవర్గానికి ఘన సన్మానం




**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, 14:**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ తాజా మాజీ పాలకవర్గానికి మంగళవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నంలతో పాటు తాజా మాజీ వార్డ్ మెంబర్లు,ఉపసర్పంచ్ లను గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ ఎంవిఆర్ కుమార్ బాబు, డిప్యూటీ ఎంపీడీవోలు కాశీ విశ్వనాథ్,ఉషారాణి,కార్యదర్శి జ్యోతుల పద్మరాజులు ఘనంగా సన్మానించారు.గత ఐదేళ్లపాటు పంచాయతీ పాలకవర్గం సమర్థవంతంగా అందించిన సేవలను అధికారులు నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని,మదినే నూకరాజు,కట్టమూరు కొండబాబు,మేడిబోయిన చంద్రశేఖర్,తాతపూడి బుజ్జి,నాగిశెట్టి దుర్గాప్రసాద్, దొంగర.ఏసురత్నం,నూకలమంతి సత్తిబాబు,అత్తి నాగమణి,అప్పికొండ కిషోర్, చెవల శాంతి,కడుగుల నాగమణి, కేశవరపు అమ్మాజీ, దారపు శ్రీనివాస్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం టీడీపీ క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు

అంబేద్కర్ బాటలోనే తెలుగుదేశం పార్టీ -- ఎమ్మెల్యే బండారు






**రావులపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14 :**"అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయం" అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ, "రాజ్యాంగ నిర్మాత, మహా మేధావి, దార్శనికుడు డాక్టర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించి గొప్ప ప్రజాస్వామ్యానికి పునాది వేశారు" అని కొనియాడారు.అంబేద్కర్ స్ఫూర్తి, ఆశయాల బాటలోనే తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకున్నారని గుర్తుచేశారు. "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సందేశం కూడా అంబేద్కర్ ఆలోచనల ప్రభావమేనన్నారు.అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కె.ఆర్. నారాయణన్ ను రాష్ట్రపతిగా, జి.ఎం.సి బాలయోగి ను లోక్‌సభ స్పీకర్‌గా నియమించడం వంటి చర్యలు ఇందుకు ఉదాహరణలని చెప్పారు.దళిత సంక్షేమం కోసం ప్రత్యేక కమిషన్లు, కోర్టులు, సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, సంక్షేమ హాస్టళ్లు, ఉచిత విద్యుత్ వంటి పలు కార్యక్రమాలు అమలు చేసినట్లు వివరించారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సేవలను చిరస్థాయిగా నిలిపే ఉద్దేశంతో అమరావతిలో 125 అడుగుల విగ్రహ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో పునరంకితం అవుదాం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్14:**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం కొత్తపేట నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌దేనని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వ సాధన కోసం అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సదా ఆచరణీయమని, ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు.

అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, తత్వవేత్త, రాజనీతి కోవిదుడిగా నిలిచారని, అస్పృశ్యతను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ సాధించడం ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాత్రత్వం కలిగిన సమాజ నిర్మాణమే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు. నేడు అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే అది అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం వల్లేనని, ప్రజలకు సమాన ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేశారని తెలిపారు. ప్రభుత్వాలు సరిగా పనిచేయకపోతే ప్రజలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వాటిని మార్చగలగడం ప్రజాస్వామ్య శక్తి అని వివరించారు.అంబేద్కర్ ఇచ్చిన "బోధించు -- సమీకరించు -- పోరాడు" అనే నినాదం నేటికీ నిత్య ఆచరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనలో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలు వాడపాలెం పెదపేట, కొత్తపేట రెడ్డప్పవారిపేట, కొత్తపేట బస్టాండ్ సెంటర్, కమ్మిరెడ్డిపాలెం, ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి, భీమారావు, ముత్యాల బాబ్జి, కంఠంశెట్టి శ్రీనివాస్, కె.వి. సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ లతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

- బెట్టింగ్ లకు పాల్పడితే చర్యలు తప్పవు
- జగ్గంపేట సీఐ తిరుపతిరావు హెచ్చరిక


**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14:** ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో క్రికెట్ బెట్టింగ్ లపై నిరంతర నిఘా ఉంచామని జగ్గంపేట సీఐ బి.తిరుపతిరావు తెలిపారు. మంగళవారం జగ్గంపేట సర్కిల్ కార్యాలయంలో సీఐ తిరుపతిరావు జగ్గంపేట పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడారు. క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత క్రికెట్ ను చూసి ఎంజాయ్ చేయాలే తప్ప బెట్టింగ్ లకు పాల్పడి బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని సూచించారు. అనేక చోట్ల యువత క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీని వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. మరికొన్ని చోట్ల క్రికెట్ బెట్టింగ్ లకు బానిసలు కావడంతో దొంగతనాల వైపు మళ్లుతున్నారన్నారు. ఇటువంటి వాటిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టామని ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరినట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ తిరుపతిరావు పేర్కొన్నారు. బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా పాల్గొన్నా జూద చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదుచేస్తామన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో బెట్టింగ్ యాప్ ల ఉచ్చులో పడవద్దని అలా చేస్తే వచ్చే సొమ్ము మీ భవిష్యత్ ను నాశనం చేస్తుందన్నారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, స్మార్ట్ ఫోన్లో ఎవరితో మాట్లాడుతున్నారు, ఏ యాప్ లు ఉపయోగిస్తున్నారో గమనించాలని కోరారు. క్రికెట్ బెట్టింగ్ లు జరుగుతున్నట్లు తెలిస్తే సీఐ 9440796529, ఎస్ఐ 9440796569 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ తిరుపతిరావు పేర్కొన్నారు.



# జగ్గంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14:** జగ్గంపేట తహసీల్దార్ ఆఫీస్ దగ్గర ఉన్న పాత ఎస్సి హాస్టల్ లో బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావని ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ మాధురి, హాస్టల్ వార్డెన్ పెట్టా ప్రభాకర్, బాలికల హాస్టల్ వార్డెన్ రోజా, మూరా సత్తిబాబు, కలవల అబ్బులు, సలాది డేవిడ్ రాజు, ప్రొఫెసర్ బొయిడి సూరిబాబు, మురారి రవికుమార్, జాన్ వెస్లీ, కొత్త కొండబాబు, సబ్బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14:** జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి పాల్గొని పేదలకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో గత రెండు సంవత్సరాలుగా నిరుపేదలకు భోజనం అందిస్తున్నానని తెలిపారు. పేదవారి ఆకలి తీర్చడంలో లభించే ఆనందం ఏ ఇతర పనిలో లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడను సద్వినియోగం చేసుకోండి



**ఎంపీడీవో ఏ రాజు పిలుపు**

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14;**కేంద్ర ప్రభుత్వం చిన్నారుల మెరుగైన ఆరోగ్యానికి ప్రవేశపెట్టిన పోషణ్ పక్వాడను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఏ రాజు కోరారు. ఆలమూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కె.మోక్షాంజలి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో రాజు పాల్గొని ప్రసంగించారు. ఈనెల తొమ్మిదిన ప్రారంభమైన పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని 23 వరకూ కొనసాగించాలని సూచించారు. చిన్నారులు, విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవలసిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా వివరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. జంక్‌పుడ్స్ జోలికి వెళ్లొద్దని హెచ్చరించారు. సాంప్రదాయ బద్ధమైన ఆహారాన్ని మాత్రమే భుజించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పోషణ్ పక్వాడ పోస్టర్‌ను ఎంపీడీవో రాజు ఆవిష్కరించారు. అలాగే ఆలమూరు, నర్శిపూడి, చొప్పెల్ల సెక్టార్ల పరిధిలోని పలు గ్రామాల్లో పోషణ్ పక్వాడ కార్యక్రమాలు జరిగాయి. సూపర్‌వైజర్లు బి,వరలక్ష్మి, కె.నాగసత్యవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేట పంచాయతీ గ్రామసభ



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** జగ్గంపేట గ్రామపంచాయతీలో మంగళవారం 2026-27 సంవత్సరానికి సంబంధించి మొదటి గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ అభివృద్ధి అధికారి జి.శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామ సభకు పంచాయతీ ప్రత్యేక అధికారి, జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంవత్సరంలో నూతనంగా గ్రామంలో చేపట్టబోయే పనుల కోసం చర్చించారు. ప్రస్తుత ఎండాకాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అల్లవరం,పెన్ పవర్, ఏప్రిల్ 14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అల్లవరం మండలం గోడి గ్రామంలో ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి స్వీట్లు పంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల,నిమ్న కులాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అతని అడుగుజాడల్లో యువత అంతా అతని ఆశయాల సాధన కోసం పనిచేయాలని, కుల వివక్షకు వ్యతిరేకంగా, సమాన హక్కుల కోసం పోరాడాలని, ఈరోజు మనందరికీ ఓటు హక్కు ఉందంటే అది అంబేద్కర్ కల్పించిన హక్కు అని, తెలియజేశారు. ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పట్ల సిద్ధ శుద్ధితో పనిచేయడం లేదని, వారికి కేటాయించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా వినియోగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మి ఆనందరావు, మంద నాగరాజు, మమ్మిడివరపు నాగేశ్వరరావు, బొమ్మి మహేష్, బొమ్మి చంటి ,బొమ్మి ప్రసాద్, బొమ్మి బాలాజీ, బొమ్మి బాబులు ,బొమ్మి రాజేష్, నాని ,రత్నం రాజు ,సతీష్, స్మైలీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో అగ్నిమాపక వారోత్సవాలు -
## ప్రజల్లో భద్రతపై విస్తృత అవగాహన





**కొత్తపేట,పెన్ పవర్, ఏప్రిల్14:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవ శాఖ ఆధ్వర్యంలో కొత్తపేట ఫైర్ స్టేషన్ వారు ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జ్ మహేష్ శంకర్ తమ సిబ్బందితో కలిసి మంగళవారం ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.అగ్నిమాపక వాహనంతో పెట్రోల్ బంకులు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, అపార్ట్మెంట్లు, ఆసుపత్రులు ,గృహ ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహిస్తూ అగ్ని ప్రమాదాల నివారణపై సూచనలు అందించారు. ముఖ్యంగా ఎల్పీజీ గ్యాస్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటలు వ్యాపించినప్పుడు పాటించాల్సిన చర్యలు, విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రజలకు వివరించారు.మంగళవారం కొత్తపేట మెయిన్ రోడ్‌లోని అపార్ట్మెంట్లు, సంత మార్కెట్లు, జనసమ్మర్ధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారు. అదనంగా, కాలువలు, నదులు, చెరువుల్లో ఈతకు వెళ్లే ప్రమాదాలపై హెచ్చరిస్తూ, వేసవి సెలవుల్లో చిన్నారులు, విద్యార్థులు నీటి కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ అగ్నిమాపక వారోత్సవాల ద్వారా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా అధికారులు తెలియజేశారు.

## అంబేద్కర్‌పై అపార భక్తి చాటిన యువకుడు రూ.3 లక్షల సొంత నిధులతో నిర్మాణం





**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మందపల్లి మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద విశేష కార్యక్రమం జరిగింది.స్థానిక యువకుడు గెడ్డం గోపి తన సొంత ఆర్థిక నిధులతో విగ్రహానికి బేస్‌మెంట్ పీఠం వరకు సులభంగా చేరుకునేలా స్టీల్ రైలింగ్‌తో కూడిన ఇనుప మెట్లను,గ్రానైట్ ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.

గ్రానైట్ పనులు సహా మొత్తం సుమారు రూ.3 లక్షల వ్యయంతో ఈ నిర్మాణాన్ని గెడ్డం గోపి స్వయంగా సమకూర్చి తయారు చేయించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యమైన నిర్మాణంతో ఈ మెట్లు ఏర్పాటు చేయడం ఆయన సేవాభావాన్ని మరింత స్పష్టంగా చూపిస్తోంది.ఈ స్టీల్ మెట్లను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మాజీ సర్పంచ్ చింతం కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాధారణ వ్యక్తి అయిన గెడ్డం గోపి సమాజానికి ఆదర్శంగా నిలిచేలా తన వంతు సేవ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.అంబేద్కర్ విగ్రహానికి ప్రజలు సులభంగా చేరుకుని పూలమాలలు వేసేందుకు, నివాళులు అర్పించేందుకు ఈ మెట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ముఖ్యంగా అంబేద్కర్ జయంతి వంటి ప్రత్యేక సందర్భాల్లో ఈ ఏర్పాట్లు మరింత సౌకర్యాన్ని కలిగిస్తాయని తెలిపారు.

గెడ్డం గోపి చేసిన ఈ సేవ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల ఆయనకు ఉన్న అపారమైన గౌరవం, శ్రద్ధ, భక్తిని ప్రతిబింబిస్తోందని నాయకులు కొనియాడారు. స్వచ్ఛందంగా తన సొంత డబ్బులతో ప్రజలకు ఉపయోగపడే పనిని చేయడం ద్వారా గోపి ఇతరులకు ఆదర్శంగా నిలిచాడని ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గడ్డం గోపిని అభినందించారు.

## నేడు జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభం

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14**: జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఈనెల 15వ తేదీ బుధవారం ప్రారంభం కాబోతుంది. 2014-19 టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో అనేక చోట్ల అన్నా క్యాంటీన్లు ఏర్పాటయ్యాయి. అయితే జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు కాకపోవడంతో ప్రజలు ఎంతో నిరాశ చెందారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నా క్యాంటీన్ పేరుతో అన్నదానం చేస్తున్నారు. దీంతో వారానికి ఒక్కసారైనా పేదల ఆకలి తీర్చడంలో తమ వంతు సహకారం అందిస్తున్నారు. అయితే జగ్గంపేట నుంచి గోకవరం వెళ్లే రోడ్డులో పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ కు స్థల సేకరణ చేపట్టి త్వరితగతిన అన్నా క్యాంటీన్ ను నిర్మించడం జరిగింది. అన్ని హంగులతో బుధవారం అన్నా క్యాంటీన్ జగ్గంపేట ప్రజలకు అందుబాటులోకి వస్తుండడంతో ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని జగ్గంపేట ప్రజల అవసరాలను గుర్తించి ప్రజోపకరమైన కార్యక్రమాలు చేపడతారని జగ్గంపేట ప్రజలు కొనియాడుతున్నారు.

# మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

- ఘనంగా వైఎస్సార్‌సీపీ నేత శ్రీనివాసు జన్మదిన వేడుకలు




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14;**మండలంలోని చింతలూరులో మంగళవారం ఉచిత మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు జరిగింది. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నామాల శ్రీనివాసు 50వ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు స్థానిక కూడలిలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రయాణీకులు, వాహనదారులతో పాటు శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఈమజ్జిగను పంపిణీ చేశారు. సుమారు రూ 20 వేల విలువైన 25 బకెట్ల మజ్జిగను సుమారు మూడు వేల మందికి అందజేశారు. ఈసందర్భంగా దాత శ్రీనివాస్ సేవలను కొనియాడిన పలువురు నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేతలు నేలపూడి రత్నకుమారి, నూకపెయ్యి సూరిబాబు, మార్గాని యేసు, మోటుపల్లి వెంకన్న, ఈదల తేజ తదితరులు పాల్గొన్నారు.

## నర్సిపూడి పిఏసిఎస్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14;**మండలంలోని నర్సిపూడి పిఏసిఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు రాయుడు వెంకటస్వామి (బాబ్జి) అదివారం కూటమి నాయకులు దున్నే స్వామి నాయుడు, ఉన్నమట్ల బాలాజీ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. సొసైటీలో ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరుగుతాయని,రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి తమ పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఇతరత్రా అనుమానాలు ఏమైనా ఉంటే విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఏవో) బి మీనా, కందిబొట్ల బాలాజీ, గుత్తుల శ్రీరాములు, చాముకూరి శ్రీను,దొమ్మేటి ప్రసాద్, చలపతి రమణ,సొసైటీ సీఈవో, విఏఎలు, పంచాయతీ కార్యదర్శి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
- మాజీ మంత్రి ముద్రగడ, ప్రతిపాడు వైసీపీ ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్, 14:** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దలు, అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, ముద్రగడ పద్మనాభం. ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కులు, సామాజిక న్యాయం ప్రతి ఒక్కరికీ అందాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా నేటి యువత విజ్ఞానాన్ని ఆయుధంగా చేసుకుని, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,పలువురు కూటమి,నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సావాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి.

**–పెద్దాపురం క్రైమ్ సి ఐ, అంకబాబు, కిర్లంపూడి ఎస్సై, జి సతీష్.**



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్,14:** భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పెద్దాపురం క్రైమ్ సీఐ, అంకబాబు, కిర్లంపూడి ఎస్సై, జి సతీష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కిర్లంపూడి ఎస్సీ పేటలో నిర్వహించిన అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలకు అంబేద్కర్ యువజన కమిటీ పిలుపుమేరకు సీఐ అంకబాబు, ఎస్సై జి సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ,అంకబాబు, ఎస్సై,జి సతీష్ మాట్లాడుతూ, అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్ల దేశంలో బడుగు బలహీన వర్గాలే కాకుండా, అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగ ఫలాలు అందుకుంటున్నారన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ మేధావిగా, దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తిగా కొనియాడుతున్నారంటే ఆయన చదువుకున్న చదువు ద్వారానే సాధ్యమైందన్నారు. ప్రపంచంలో ఆయన సాధించిన డిగ్రీలు ఎవరు సాదించలేదన్నారు. నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులోఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలు విచ్చేసిన సిఐ,ఎస్ఐలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా భద్రతను కాపాడడం ద్వారా రాజ్యాంగ విలువలను పరిరక్షించాలి.



**ఆలమూరు ఎస్సై జి నరేష్.**

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14;**నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆలమూరు ఎస్సై జి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలమూరు పోలీస్ స్టేషన్ లో తన పోలీస్ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సమాన హక్కుల సాధనకు కృషి చేసిన మహనీయుడని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మహత్తర విలువలకు పునాది అని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపూర్వమని ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, సమాజంలో వివక్ష లేకుండా చట్టం ముందు అందరూ సమానంగా ఉండేలా కృషి చేయడం మన బాధ్యతని, పోలీస్ శాఖ సిబ్బంది అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ నిబద్ధత, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని, శాంతి, సామరస్యం, ప్రజా భద్రతను కాపాడడం ద్వారా రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.





- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,ఏప్రియల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్తిపాడు గ్రామంలో కళామందిర్, ఇందిరానగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుపుల సత్యప్రభ రాజా మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం" పెంపొందించేందుకు రాజ్యాంగంలో అనేక అధికారణలు పొందుపరిచారని దీనిద్వారా సమ సమాజస్థాపన జరిగిందన్నారు.

అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో అందరం పునరంకితమవుదాం





**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 14:**అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,అట్టడుగు వర్గాలకు సమానత్వం సాధించడం కోసం, స్వేచ్ఛ, సమానత్వాలను అందించే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సదా ఆచరణీయం, సదా మనకు మార్గదర్శకం అని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గండేపల్లి మండలం గండేపల్లి, సింగరం పాలెం గ్రామాలలో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ తో కలిసిఆయనపాల్గొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త, తత్వవేత్త, రాజనీతి కోవిదులు, మన దేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పించుకొనే అదృష్టం తనకు కలగడం గొప్ప అదృష్టంగా మోహనరావు పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి తన కలం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి దిశా,దశ నిర్దేశం చేసే రాజ్యాంగాన్ని,చెక్కుచెదరనటువంటి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. భారతదేశ రాజ్యాంగానికి ఉన్నటువంటి గొప్పదనం మరే దేశ రాజ్యాంగానికి లేదన్నారు. అస్పృశ్యతకు గురైనా వెరవకుండా గొప్ప విద్యావంతుడిగా లండన్ ఎకనామిక్స్ స్కూల్లో చదువుకుని ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టా అందుకున్న మహోన్నత శక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. సమానత్వం ఉండాలి, సమ సమాజం కావాలి, అందరూ స్వేచ్ఛగా, సౌభ్రాత్రత్వంతో బ్రతకాలనే లక్ష్యంతో ఆయన రాజ్యాంగాన్ని అందించారన్నారు. నేడు అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే ఆయన ఇచ్చిన రాజ్యాంగం వల్లే అని ప్రశంసించారు. అందరికీ సమానంగా ఓటు హక్కుని ఇచ్చి ప్రభుత్వాలు సరిగ్గా పనిచేయకపోయినా, ఐదు సంవత్సరాలకు ఒకసారి వారిని గద్దె దించేలా, మరొకరిని ఎన్నుకునేలా ప్రజల చేతుల్లోనే అధికారం పెట్టారని, అదే ప్రజాస్వామ్యమని, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగంగా గణతికెక్కిందని ప్రశంసించారు. ఆయన అందించిన బోధించు సమీకరించు, పోరాడు, నిత్య ఆచరణీయమన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అంబేద్కర్ ఆశయ సాధనలోనే ముందుకు వెళుతుందన్నారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు 1990లో నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఉన్న సందర్భంలో వీపీసింగ్ ప్రధానిగా ఉన్న సందర్భంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వాలి అని డిమాండ్ చేసి భారత ప్రభుత్వం భారతరత్న అందించేలా చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని గుర్తు చేశారు. అలాగే పార్లమెంటులో మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఈ రెండు గౌరవాలు ఎన్టీ రామారావు నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఉన్నప్పుడే జరిగాయని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ సదా బడుగు, బలహీన వర్గాలు, దళితుల పక్షాన నిలిచి ఉంటుందని ఆయా సందర్భాలను ఉదహరించారు. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో భాగస్వామ్యాన్ని కల్పించిన అంశాలను ప్రస్తావించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో అందరం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, చంద్రు బ్రహ్మరాజు, సింగరంపాలెం గ్రామ టిడిపి నాయకులు, దళిత నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి శరణ్యం.

-ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రియల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానమే ఈ దేశానికి శరణ్యమని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్ర మైన ప్రత్తిపాడులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాలను వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ సమాజానికి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు.అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకే నాయకుడు కాదని అంబేద్కర్ అందరివాడు అని గుర్తు చేశారు. ఆయన రచించిన రాజ్యాంగ ఫలాలు అందరూ పొందుతున్నారన్నారు.
అంబేద్కర్ ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని నిత్య జీవితంలో ఆచరించాలని కోరారు.నేటి యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
విద్యే ఆయుధం అని చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యం' అన్న అంబేద్కర్ మాటలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.




## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించిన జగ్గంపేట సీఐ



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14:** జగ్గంపేట అగ్నిమాపక కేంద్రంలో మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరిగే ఈ వారోత్సవాల మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా పలు సేవా మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట సీఐ బి.తిరుపతిరావు విచ్చేసి అగ్నిమాపక కేంద్ర అధికారులతో కలిసి వారోత్సవాలను ప్రారంభించారు. తొలుత, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అగ్నిమాపక వాహనంతో కూడిన భారీ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు ప్రమాదాల నివారణపై నినాదాలు చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. జగ్గంపేట బస్టాండ్ ప్రాంతంలో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల దృష్ట్యా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే స్పందించే విధానాలపై ప్రయాణికులకు మరియు స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట అగ్నిమాపక కేంద్ర అధికారి, సిబ్బంది మరియు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జి వేమవరం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**కాకినాడ, పెన్ పవర్ ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జి వేమవరం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.గ్రామ ప్రజలు, నాయకులు భారీగా పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్,స్టూడెంట్ జేఏసీ అధ్యక్షులు ప్రత్తిపాటి బుల్లి రాజు,బీసీ సంఘం నాయకులు అనుసూరి సతీష్ హాజరయ్యారు.గ్రామ పొలిమేరల నుంచి డప్పులు, తీన్మార్లతో ఊరేగింపుగా అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ సమానత్వం,న్యాయం, సామాజిక చైతన్యం కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని,ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని నాయకులు పిలుపునిచ్చారు.గ్రామస్తులు,యువకులు,అంబేద్కర్ వాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మహోన్నతవ్యక్తి.

-జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్.




**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్, 14:** ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు.కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలలో తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు.అలాగే అంబేద్కర్ అన్ని కులాలకు ఆదర్శం అని పేర్కొంటూ, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామవరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14:** మండలంలో రామవరం గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా వైసీపీ జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, సగర సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి(అబ్బు) అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణేష్ రాజా మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, ప్రపంచ మేధావిగా ఎదిగారన్నారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రావుల స్వామి, బండి నాగేశ్వరరావు, రావుల సురేష్ కుమార్, ఆచంట అప్పన్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి.



-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా.

**కిర్లంపూడి/పెన్ పవర్, ఏప్రియల్, 14:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ "ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పిలుపునిచ్చారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు మండలం, పెదశంకర్లపూడి గ్రామ పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ట్రాక్టర్ ను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రత్తిపాడు ఎంపీడీఓ ఎం.వి.ఆర్ కుమార్ బాబు,తోపాటు గ్రామ ప్రత్యేక అధికారి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు ఘన నివాళి

జయంతి వేడుకల్లో వెంకటేశ్వర సంస్థల అధినేత చినబాబు



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14;**ఆలమూరు మండలం పెనికేరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సీ పేటలో సంఘ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వెంకటేశ్వర సంస్థల అధినేత చిన్నబాబు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు. ఆయన రాసిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం అందించింది. శిక్షణ పొందండి, సంఘటితం అవ్వండి, పోరాడండి అనే ఆయన మాటలు నేటికీ మనకు మార్గదర్శకం అన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ముందుగా సంఘ పెద్దలు యువకులు చిన్నబాబుకు సాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివి.

-ప్రత్తిపాడు వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రియల్, 14:** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివని ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మురళీకృష్ణంరాజు నివాసంలో మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి కేక్ కటింగ్ ఏర్పాటు చేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రత్తిపాడు మండలం ధర్మవరం, పోతులూరు గ్రామల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడు రచించిన భారత రాజ్యాంగం వల్ల బడుగు బలహీన వర్గాలే కాకుండా, అన్ని వర్గాల ప్రజలు అనేక విధాలుగా లబ్ధి పొందుతున్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ముదునూరి సీతారామరాజు పత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, ధర్మవరం గ్రామ మాజీ సర్పంచ్ బెశీతుకుర్తి సుశీల,అబ్బాయి,ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి ,వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు పత్తిపాడు మండలం ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ ,జువ్వల దొరబాబు ,తూపాటి బాబ్జి,దాడి పుత్రయ్య,,నల్ల వెంకటేష్ ,జువ్వల ముసలయ్య,రాపా అప్పన్న ,దొడ్డిపట్ల కృష్ణ ,పోకనాటి వెంకటేశ్వరరావు,మచ్చర్ల రాజు,గొనగాల అజయ్,వార్డ్ నెంబర్ తాతపూడి బుజ్జి,వార్డ్,మురా గంగబాబు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పల్లెలే లక్ష్యంగా స్వచ్ఛ రథం" పరుగులు.





**-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్ ఏప్రియల్, 14:** ప్లాస్టిక్ రహిత పల్లెలే లక్ష్యంగా స్వచ్ఛ రథం పరుగులు పెడుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.

ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం స్వచ్ఛ రథం"ను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ వ్యర్థాలు, కాలుష్య రహితంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమమే ఈ 'స్వచ్ఛ రథం' కార్యక్రమం అన్నారు.స్వచ్ఛ రథం పేరుతో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా గ్రామాలలోని ప్రతీ ఇంటి నుండి ప్లాస్టిక్ వస్తువులు, ఇనుము, అట్ట పెట్టెలు, పాత కాగితాలు, ఈ-వ్యర్థాలు, ఇతర పనికిరాని వస్తువులను తీసుకుని దానికి బదులుగా గృహాలకు అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ మహత్తర కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు, ప్రజలు తమ వ్యర్థాలను కూడా ఉపయోగకరమైన వస్తువులుగా, ఆదాయ వనరుగా మార్చుకునేందుకు దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు.ఈ సందర్భంగా జండా ఊపి స్వచ్ఛ రథంను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.వి.ఆర్ కుమార్ బాబు తోపాటు పలువురు కూటమి నాయకులు ఉన్నారు.

# 8500 మంది విద్యార్థులకు దివిస్ లేబరేటరీస్ రూ.3.10 కోట్ల విరాళం





**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 14:** జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న 8,500 మంది విద్యార్థులకు దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థ రూ. 3.10 కోట్ల విలువైన వస్తువులను విరాళంగా అందించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా మొదటి విడతగా 500 పరుపులను జిల్లాలోని నాలుగు బీసీ హాస్టళ్లకు పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన వాహనాన్ని మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం దివిస్ లేబరేటరీస్ చేసిన ఈ సేవ అభినందనీయమని పేర్కొన్నారు.వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం పరుపులు, ఎల్ఈడి ట్యూబ్ లైట్లు, సీలింగ్ ఫ్యాన్లు, దోమతెరలు, ఆర్ఓ ప్లాంట్లు, ఇన్వర్టర్లు వంటి అవసరమైన సామగ్రిని సమకూర్చినట్లు తెలిపారు.మొత్తం అందించిన సామగ్రిలో పరుపులు 5,635, ఎల్ఈడి ట్యూబ్ లైట్లు 1,477, సీలింగ్ ఫ్యాన్లు 1,157, దోమతెరలు 563, ఆర్ఓ ప్లాంట్లు 47, ఇన్వర్టర్లు 49 ఉన్నాయని వివరించారు. ఈ వస్తువులను దశలవారీగా సంబంధిత సంక్షేమ వసతి గృహాలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ విరాళం ద్వారా విద్యార్థులు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీవో పీ. త్రినాథ్, దివిస్ లేబరేటరీస్ ప్రతినిధులు ఆర్. సుధాకర్, హెచ్ఆర్ హెడ్ ఆర్.బి. వాసుబాబు, మేనేజర్ కె. తేజ, ఎన్. బాలకృష్ణ, బీసీ హాస్టల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ మార్గం స్ఫూర్తి





**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14:**డాక్టర్ అంబెడ్కర్135వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం బిల్లకుర్రు గ్రామం నెల్లివారి పేటలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడిన వారు,అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. భారతదేశానికి దిశా, దశ నిర్దేశం చేసిన రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వానికి పునాది వేసిన మహోన్నత నాయకుడని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి ఆయన అందించిన రాజ్యాంగం గొప్పదనాన్ని వారు గుర్తుచేశారు.అస్పృశ్యతను ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ సాధించడం ఆయన సంకల్పబలాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ మార్గం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి





- కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాలకు శ్రీకారం

**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 14:** ప్రమాద సమయాల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలు, వరదలు వంటి విపత్తుల సమయంలో వారు అందిస్తున్న సేవలు అమూల్యమని కొనియాడారు.జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రామరావుపేటలోని జిల్లా అగ్నిమాపక అధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు.అమరవీరుల దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ వారికి కలెక్టర్ అంజలి ఘటించారు. ముఖ్యంగా కేరళ ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్‌కు చెందిన సోనీ ఎస్.కుమార్, ఉత్తరప్రదేశ్ ఫైర్ సర్వీసెస్‌కు చెందిన డంగర్ సింగ్ త్యాగాలను గుర్తుచేశారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలకు కలెక్టర్ జెండా ఊపి శ్రీకారం చుట్టారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే కరపత్రాలు, గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం అగ్నిమాపక శాఖకు సంబంధించిన రక్షణ పరికరాలను పరిశీలించి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ 1944లో జరిగిన ముంబై డాక్ యార్డ్ పేలుడులో అమరులైన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకోవడం, ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్, పరిశ్రమలు, ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అగ్ని భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఏడు అగ్నిమాపక కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఎక్కడైనా ప్రమాదం సంభవించిన వెంటనే సిబ్బంది స్పందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రూ.22 లక్షల విలువైన పర్సనల్ ఎక్విప్మెంట్‌ను సమకూర్చినట్లు, భవిష్యత్తులో సీఎస్ఆర్ నిధులతో మరిన్ని పరికరాలు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు, అదనపు అధికారి బి.ఏసుబాబు, సూపరింటెండెంట్ జీఎస్.ఏ వినాయక్, డి.వీరబాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి

**జిల్లాలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**





**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 14:** ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, త్యాగాలను ప్రతి ఒక్కరూ గుండెల్లో పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు.జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రపాలెం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన దేశానికి అనువైన, సమగ్ర రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలకు స్పష్టమైన విధివిధానాలు రూపొందించి ప్రజాస్వామ్య పాలనకు మార్గదర్శకత్వం వహించారని తెలిపారు.బడుగు, బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. మహిళలకు ఓటు హక్కు కల్పించడం, సమాన హక్కులు అందించడం ఆయన కృషి ఫలితమని పేర్కొన్నారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందని, హౌసింగ్, ఉచిత విద్యుత్, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సౌరశక్తి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు.ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో అసమానతలను తొలగించేందుకు చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ అంబేద్కర్‌పై కవిత చదివి వినిపిస్తూ ఆయనను "అంధకారంలో న్యాయదీపం"గా అభివర్ణించారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణంగానే సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సభలో పాల్గొన్నవారు పిలుపునిచ్చారు.